స్మార్ట్ మీటర్ల టెండర్లపై
అసత్య ప్రచారాలు ఆపండి

అసత్య ప్రచారాలు చేసిన సంస్థలు టెండర్లలో పాల్గొనవచ్చు!
అందరికి తెలిసే విధంగా త్వరలో టెండర్లు పిలుస్తాం!
రాష్ట్ర విద్యుత్ అటవీ భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి!

విశాలాంధ్ర - పుంగనూరు: గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున రాష్ట్ర విద్యుత్ అటవీ భూగర్భగనుల శాఖ మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరడి గుంట సింగిరగుంట మేళం దొడ్డి పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకం అవుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని అధికారుల ద్వారా పరిష్కరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ను ప్రజలకి వివరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యుత్తు స్మార్ట్ మీటర్లు టెండర్ల అంశంపై ఒక పత్రిక అసత్య ప్రచారాలతో ప్రత్యేక శీర్షికను ప్రచురించడం జరిగిందని ప్రభుత్వం ఎలాంటి అవినీతి కి తావునీయకుండా సంక్షేమ పథకాలను అందిస్తుంటే ఒక పత్రిక మా ప్రభుత్వంపై నిత్యము విష ప్రచారం చేస్తున్నదని పేర్కొన్నారు విద్యుత్ శాఖలో సంస్కరణలను అమలు చేయాలని నాణ్యమైన విద్యుత్తు ప్రజలకు అందించాలని నా శక్తి వంచన లేకుండా పనిచేస్తుంటే ఇలా విష ప్రచారం చేయడం తగునా అంటూ చురకలు అందించడం జరిగింది ప్రజలు ఇలాంటి అసత్య ప్రసారాలను ఎక్కడకు అక్కడ ఖండించాల్సిన అవసరం ఉన్నదని పిలువునివ్వడం జరిగింది స్మార్ట్ మీటర్లు అనేక సదుపాయాలు ఉండడంతో సాధారణంగానే ధర ఎక్కువగా ఉంటుందని వాటిని మామూలు మీటర్లతో పోల్చి ధర ఎక్కువ అని ప్రచారం చేయడం తగ్గదని పేర్కొన్నారు ఏ ఒక వ్యక్తిని ఉద్దేశించి ప్రభుత్వం టెండర్లు మంజూరు చేయలేదని ఆ విషయం పత్రిక యాజమాన్యం గుర్తించుకోవాలని సూచించారు ఏ ఒక్కరికో పనులు ఇచ్చే పరిస్థితి లేదని ఎవరైనా సరే ఈ టెండర్ లో పాల్గొనవచ్చునని తెలియజేశారు అసత్య ప్రచారం చేస్తూ ప్రచురించిన పత్రిక యాజమాన్యం ఈ టెండర్లలో పాల్గొనవచ్చునని సూచించారు ప్రస్తుతం ఆర్ డి ఎస్ ఎస్ కింద ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటికీ ఈ మీటర్లు బిగిస్తున్నాం అన్నారు కేంద్రం నిర్ణయించిన సూచనలు మేరకు ఆ టెండర్లను పిల్చామని పేర్కొన్నారు ఒక ప్రైవేట్ వ్యక్తికి టెండర్లు ఇచ్చినట్లు పత్రికలో వార్త రాశారని అలాంటిది ఏదీ లేదని ఈ విషయం గుర్తుంచుకొని ఆ పత్రిక యాజమాన్యం వార్తలు రాస్తే బాగుంటుందని సూచించారు త్వరలో రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు కేవలం జవాబు దారితనం తీసుకుని రావడమే దీని ముఖ్య ఉద్దేశం అని దీనిపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేసిన పట్టించుకోకూడదని రైతులకు సూచించారు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచే ముందుకు వెళ్తామని తెలిపారు అనంతరం వనమల దీన్నే జడ్పీ హైస్కూల్లో మండలంలోని 17 ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 1160 మంది విద్యార్థులు 148 మంది ఉపాధ్యాయులకు ట్యాబులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు జింక చలపతి తంబాలపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి మూడ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ రాష్ట్ర జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి జ్ఞాన ప్రసన్న చంద్రరెడ్డి యాదవ్ మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష జిల్లా పరిషత్తు సీఈవో ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెవిరెడ్డికి ముఖ్యమంత్రి జగన్ పరామర్శ

- చెవిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించిన జగన్
- మనోధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఓదార్పు

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి జిల్లా చంద్రగిరి శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిపరామర్శించారు.గురువారం సాయంత్రం తుమ్మలగుంటకు చేరుకున్న ముఖ్యమంత్రి జగన్ చెవిరెడ్డి తండ్రి సుబ్రమణ్యం రెడ్డి చిత్ర పటానికి పూలు వేసి నివా ళులు అర్పించారు. అనంతరం ఇంట్లోకి వెళ్లిన జగన్ ఎమ్మెల్యే చెవిరెడ్డి తల్లి మునిరత్నమ్మ చేయి పట్టుకుని మనోధైర్యం కల్పించారు. ఆ తర్వాత కుటుంబ సభ్యులు అందరినీ ఎంతో ఆప్యా యంగా పలుకరిస్తూ ఓదార్పు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చెవిరెడ్డి సోదరులు చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, ఆయన కుటుంబీకు లను ప్రేమతో పలుకరించి దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పా రు. చెవిరెడ్డి ఇంట్లో సుమారు 20 నిమిషాలు గడిపిన సీఎం జగన్ సుబ్రమణ్యం రెడ్డి మరణానికి గల కారణాలను అడగగానే చెవిరెడ్డి వివరించారు.

అభిమాన నేత కోసం తరలి వచ్చిన జనం: తమ అభిమాన నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోసం జనం భారీగా తరలి వచ్చారు. జగన్ చెవిరెడ్డి ఇంటి వద్దకు రాగానే జై జగన్.. జైజై జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదించారు. దీంతో ముఖ్యమంత్రి జగన్ జనం కూర్చున్న చోటుకి వెళ్లి అభివాదం చేస్తూ వారి నుంచి వినతులు స్వీకరించారు. సీఎం గ్యాలరీ వద్దకు రాగానే జనం ఒక్క సారిగా ముందుకు రావడంతో పోలీసులు కట్టడి చేశారు.

పోలీసుల గుప్పిట్లో తుమ్మలగుంట: ముఖ్యమంత్రి జగన్ రాకతో తుమ్మలగుంట గ్రామాన్ని పోలీసులు తమ గుప్పిట్లోకి తీసుకున్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పోలీసులు హడావుడి చేయగా సరిగ్గా సీఎం కాన్వాయ్ వచ్చే గంట ముందు నుంచి ప్రతి ఇంటి ముందు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీగా గ్రామంలోకి చేరుకుని ప్రతి ఇంటి మేడపైనా నిలబడి పహారా కాశారు. ఎట్టకేలకు ముఖ్యమంత్రి జగన్ పర్యటన విజయవంతం కావాడంతో పోలీసులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

వైఎస్ఆర్ జగనన్న భూహక్కు,భూరక్ష పత్రాలపంపిణి వేగవంతంచేయాలి

హౌసింగ్ లే-అవుట్ ల స్టేజ్ వారీగా కన్వర్షన్ పూర్తి చేయాలి
ఈ -క్రాప్, ఈ కే వై సీ పనులను వేగవంతం చేయాలి : సి.ఎస్. జవహర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : వైఎస్ఆర్ జగనన్న భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీ కార్యక్రమం ను వేగవంతం చేయాలని సి.ఎస్. జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను జాయింట్ కలెక్టర్ లను ఆదేశించారు. గురువారం ఉదయం అమరావతి నుండి సంబంధిత కార్యదర్శులతో కలసి అన్నిజిల్లాల కలెక్టర్లతో, జాయింట్ కలెక్టర్ లతో వర్చువల్ విధానంలో రీ సర్వే, ల్యాండ్ అక్విజేషన్, హౌసింగ్ వ్యవసాయం, స్పందన, గడపగడపకు మన ప్రభుత్వం అంశాలపై సమీక్ష నిర్వహించగా కలెక్టరేట్ నుండి జిల్లా జాయింట్ డి.కే బాలాజీ సంబంధిత అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. వైఎస్ఆర్ జగనన్న భూ హక్కు భూ రక్ష పట్టాల పంపిణీ కార్యక్రమంను వేగవంతం చేయాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళ పథకంలో భాగంగా జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణాలను స్టేజ్ వారీగా కన్వర్షన్ లను వేగవంతం చేయాలని తెలిపారు. 90 రోజుల ఇళ్ళ నిర్మాణం సంబంధించి మైగ్రేషన్, చనిపోయిన లబ్ధిదారులి వంటి దరఖాస్తులను పరిశీలించి వాటి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించాలని తెలిపారు. లే-అవుట్ లలో విద్యుత్, ఇంటింటికీ త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి పనులను పూర్తి చేయాలని తెలిపారు. రబీ, ఖరీఫ్ పంటలకు సంబంధించిన ఈ క్రాపింగ్ మరియు ఈ కేవైసీ త్వరితగతిన పూర్తి కావాలని తెలిపారు. స్పందన ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలని బియాండ్ ఎస్.ఎల్.ఎ కి వెళ్ళకుండా అర్ధవంతంగా పరిష్కారం చూపించి సంబందిత అర్జీదారునితో క్షేత్ర స్థాయి ఫోటో యాప్ లో అప్ లోడ్ చేయవలసినదిగా తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. శ్రీనివాస రావు, డి ఎల్ డి ఓ సుశీల దేవి, డ్వామా పి డి శ్రీనివాస ప్రసాద్, డి ఆర్ డి ఎ పిడి జ్యోతి. మెప్మా పి డి రాధమ్మ , జిల్లా ప్లానింగ్ మరియు స్టాటిస్టికల్ అధికారి అశోక్ కుమార్, హార్టికల్చర్ డి డి దశరథ రామిరెడ్డి , పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సిరికల్చర్ అధికారి గీతారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బలిజల ద్రోహి జగన్.....

- ఆగ్రహం వ్యక్తం చేసిన టిడిపి...

విశాలాంధ్ర- తిరుపతి : కాపుల ఓట్లతో గద్దెనెక్కిన (వైకాపా ప్రభుత్వం)వచ్చాక బలిజలకు ఉన్న రిజర్వేషన్ తీసేసి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా.బలిజలను బలి తీసుకున్నారని తెలుగు దేశం పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ , బుల్లెట్ రమణ, చిన్న బాబు , ఆముదాల తులసీరామ్ , మునిశేఖర్ , మహేష్ యాదవ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం మీడియాతో వీరు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ ఉందని తేల్చిందని.నిన్న దీనిపై క్లారిటీ ఇచ్చిందని.కానీ సీఎం జగన్మోహన్ రెడ్డి దానిని అమలు పరచడంలో ద్రోహం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి పాలనలో కులాల పరంగా కార్పోరేషన్లను ఏర్పాటు చేసి , వారికి స్థలాలు కేటాయించి భవన నిర్మాణానికి నిధులు కేటాయించడాన్ని గుర్తు చేశారు. గత తెలుగు దేశం హయాంలో తిరుపతిలోని బాలాజీ కాలనీ సమీపంలో ఆనాడు రెండు కోట్ల విలువచేసే స్థలాన్ని కేటాయించి , రెండు కోట్ల నిధులతో భవన నిర్మాణాన్ని మొదలుపెడితే .దాన్ని నిలిపివేసి , కబ్జా చేశారని.. దీనిపై ఆ ప్రాంత కార్పొరేటర్ , స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. ఇలా బలిజద్రోహిగా సీఎం జగన్ మిగిలిపోయారని .. ఇకనైనా కాపుల ఆగ్రహానికి బలికాకుండా తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.

మహిళా వర్శిటిలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్వీయూ గణిత శాస్త్ర విభాగం అధ్యాపకులు ఆచార్య వి. సుగుణమ్మ గణిత దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జీవితం గురించి ఆమె క్లుప్తంగా వివరించారు. అనంతరం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను దృష్టిలో ఉంచుకుని అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ సి. వెంకట లక్ష్మి, డాక్టర్ ఎం.శివ పార్వతి, డాక్టర్ బి.విశాలి, డాక్టర్ కె. మంజుల, డాక్టర్ పి.డి.సెల్వి, డాక్టర్ ఎ. శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజంలో అసమానతలు ఉన్నంతకాలం రిజర్వేషన్లు కొనసాగించాలి

-ఐక్య దళిత మహానాడు

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: సమాజంలో అంటరానితనం, సామాజిక, ఆర్థిక అసమానతలు ఉన్నంతకాలం ఇటు దేశంలోనూ, అటు రాష్ట్రంలోనూ రిజర్వేషన్లు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షులు కల్లూరు చెంగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఐక్య దళిత మహానాడు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్ నందు దళిత ఉద్యమకారులు పి.వి. రావు వర్ధంతి సందర్భంగా 'రిజర్వేషన్లు నేటి సమాజంలో వాటి ఆవశ్యకత' అనే అంశంపై గురువారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చెంగయ్య మాట్లాడుతూ దేశంలో సామాజిక అసమానతలు నేటికీ కొనసాగుతున్నాయని, నేటితరం వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య బి.వి. మురళీధర్, ఆచార్య స్టాన్లీ జయకుమార్, ఐక్య దళిత మహానాడు రాష్ట్ర అధ్యక్షులు ఎం. ఓబులేసు, స్వామి, రాజు, ప్రతాప్, చంద్రమోహన్, మనోజ్, మూర్తి, కేశవప్ప, కాటయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ విద్యార్థినులతో కలిసి మెలసి ఉండేలా మెలగాలి

- ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజశేఖర్
ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహణ.



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : క్యాంపస్ లో సీనియర్ విద్యార్థినులతో కలిసి మెలసి ఉండేలా మెలగాలని జూనియర్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజశేఖర్ సూచించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగా కాలనీ నందు గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మొదటి సంవత్సరం విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ పాజిటివ్ థింకింగ్ -నెగటివ్ థింకింగ్ విషయం పై అవగాహన కలిగిస్తూ క్యాంపస్ లో సీనియర్ విద్యార్థినులతో కలిసి మెలసి ఉండేలా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రిన్సిపల్స్ డాక్టర్ సి. శ్రీరాములు, డాక్టర్ సి. ఎస్. సుకుమార్ రెడ్డి హాజరయ్యారు. గెస్ట్ ఆఫ్ హానర్ గా అడ్వకేట్ శ్రీ వెంకట స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విద్య పరంగా ఎదుర్కొన్న, అవలంబించిన అనుభవాలను విద్యార్థినులతో వారు పంచుకున్నారు. డాక్టర్ శ్రీరాములు, వెంకట స్వామి గారు విద్యార్థులనుద్దేశించి తమ సందేశాన్ని అందిస్తూ మొదటి సంవత్సరం విద్యార్థినులకు వారి శుభాకాంక్షలు తెలిపారు. దీనిలో భాగంగా 2022-23 సంవత్సరానికి గాను స్టూడెంట్స్ యూనియన్‌ని ఎంపిక చేయడం జరిగిందని, తదుపరి అతిథులకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ దీనదయల్, ఐక్యూఏసి కో ఆర్డినటర్ శ్రీమతి మహేశ్వరి, ఇతర అధ్యాపకులు పాల్గున్నారు.

ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు

విశాలాంధ్ర - తిరుపతి : గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేటి సాయంత్రం తిరుపతి పట్టణం తుమ్మలగుంట లోని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి తండ్రి స్వర్గస్తులైన నేపథ్యంలో ఎమ్మెల్యే మరియు వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపిన అనంతరం సాయంత్రం 6.45 కి రేణిగుంట ఏర్పోర్ట్ కు చేరుకొన్న వీరికి సాదర వీడ్కోలు లభించింది.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్ శాఖామాత్యులు కే నారాయణ స్వామి, రాష్ట్ర అటవీ విద్యుత్తు భూగర్భ గనుల శాఖ మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చిత్తూరు జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తిరుపతి నగర పాలక మేయర్ డా శిరీష, ఎమ్మెల్యే లు బియ్యపు మదుసుధన్ రెడ్డి కిలివేటి సంజీవయ్య, కోనేటి ఆదిమూలమ్, ఎమ్మెల్సీ భరత్ కళ్యాణ చక్రవర్తి, తిరుపతి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, ఎస్పీలు పరమేశ్వర రెడ్డి తదితరులు గౌ ముఖ్య మంత్రి కి వీడ్కోలు పలుకగా ముఖ్య మంత్రి గం. 06.50 కు గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశేఖర్ డిప్యూటీ కమాండెంట్ శుక్లా, ఏ ఎస్పీలు విమల, కులశేఖర్, ఆర్డీవో శ్రీకాళహస్తి రామారావు, డిఎస్పీ లు రామచంద్రయ్య, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రామానుజం భారతీయుడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయం

-విజేత పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి
విజేత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గణితంలో అద్భుతాలు సృష్టించిన గణిత మేధావి శ్రీనివాస రామానుజం భారతీయుడిగా పుట్టడం మనం గర్వించదగ్గ విషయం అని విజేత పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజం పుట్టినరోజు సందర్భంగా విజేత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .1729 రామానుజన్ నంబర్ , బిన్నాలు, గణిత విశ్లేషణ, థియరీ లాంటివి కనిపెట్టి, అద్భుతాలు సృష్టించిన మేధావి చిన్న వయసులోనే దూరమయ్యారని, అటువంటి మేధావి మన భారతీయుడిగా పుట్టడం మనం గర్వించదగిన విషయమని డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి విద్యార్థు లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ గణిత ప్రదర్శనలో ప్రిన్సిపాల్ ఉమా సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల భద్రతలో దిశ యాప్ కీలక భూమిక

- న్యాయవాది రాజేశ్వరరావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళల భద్రతలో దిశ యాప్ కీలక భూమిక పోషిస్తూ మహిళా రక్షణకు తోడ్పడుతుందని తెలిపిన న్యాయవాది రాజేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని వెలుగు కార్యాలయంలో లింగ ఆధారిత వివక్షతకు వ్యతిరేకంగా జాతీయస్థాయి ప్రచారంలో భాగముగా దిశా యాప్ పై, మహిళా సంరక్షణపై అవగాహనా కార్యక్రమము గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది రాజేశ్వరరావు మాట్లాడుతూ ఏపీలో మహిళల భద్రతలో దిశ యాప్ కీలక భూమిక పోషిస్తోందని, ఆపదలో ఉన్నామని మహిళలు దిశ యాప్ ద్వారా సంప్రదిస్తే గరిష్టంగా ఆరేడు నిముషాల్లోనే పోలీసులు అక్కడకు చేరుకుని రక్షణ కల్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దిశ వ్యవస్థను సమర్థంగా పనిచేసేందుకు అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చారు. జాతీయ స్థాయిలో దిశ యాప్‌కు ఎన్నో అవార్డులు లభించాయని, ఎన్నో రాష్ట్రాలు దిశ యాప్ పనితీరును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏపీకి పంపించి పరిశీలించాయని అన్నారు. ఆపదలో చిక్కుకున్న మహిళలు సహాయం కోరిన వెంటనే అక్కడకు పోలీసులు చేరుకుని రక్షణ కల్పించే వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆవిష్కరించిందని చెప్పారు. అదే 'దిశ' మొబైల్ యాప్. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం దిశానిర్దేశం ప్రకారం పోలీసు శాఖ 'దిశ' యాప్‌ను రూపొందించినట్లు తెలియజేశారు. దిశ యాప్ ఎన్నో వినూత్నమైన ఫీచర్లతో రూపొందించిన ఈ యాప్ ఆధునిక సాంకేతిక వ్యవస్థతో దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందుతోందన్నారు. అలాగే ప్రతి విద్యార్థి మీ ఆండ్రాయిడ్ ఫోన్ లో ఈ అప్ వేసుకోవాలని తెలిపారు, న్యాయపరమైన సలహాలు, సందేహాలు ఉంటే 15100 కాల్ చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమములో న్యాయవాది రాజేశ్వరరావు, ఏపిఎం మునయ్య, పారా లీగల్ వాలంటరీ, వెలుగు సంస్థ సంఘం మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ఎంజిఎం హాస్పిటల్‌లో ఉచిత కో వాక్సిన్ బూస్టర్ డోస్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య దృష్ట్యా తప్పక బూస్టర్ డోస్ వేసుకోవాలనే ప్రభుత్వ సూచనల మేరకు ఇప్పుడు ఎంజిఎం హాస్పటల్స్ నందు కో వాక్సిన్ బూస్టర్ డోస్ ఉచితంగా వేస్తామని డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు ఐదు లక్షల విలువ చేసే రెండువేల కోవాక్సిన్ బూస్టర్ డోస్ లను ప్రజలకు ఉచితం గా వేయుటకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. శ్రీకాళహస్తి, చుట్టు ప్రక్క ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం 7288877300 ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచామని, ప్రతి భారత పౌరుడు ఈ బూస్టర్ డోస్ ని వేయించుకొని కరోనా నిర్మూలనలో భాగస్వాములు కావాలని తెలిపారు. డిసెంబర్ 31 వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందన్నారు.

సిమెంటు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన సర్పంచ్

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అగరాల పంచాయతీ కి సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంజూరు చేసిన 20 లక్షల రూపాయలుతో అగరాల గ్రామంలో గురువారం రోడ్డు పనులు ప్రారంభించారు. అగరాల సర్పంచ్ అగరాల భాస్కర్ రెడ్డి ఈ పనులు ప్రారంభి ంచారు. ఎన్నో సంవత్సరాలుగా వేయలేని రోడ్లను ప్రస్తుతం శాసన సభ్యులు చెవిరెడ్డి చొరవతో సిమెంట్ రోడ్డు ప్రారంబించటం ఆనందంగా ఉందని గ్రామస్తులు తెలియజేస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు దేవారెడ్డి, టి.ఎల్లప్పరెడ్డి, పి.కృష్ణారెడ్డి, పి.చిం˚జీవి రెడ్డి,టి నాగేశ్వరావు రెడ్డి, టి.రుక్మిణమ్మ,పి.మునిరాజారెడ్డి, సోము, షరీఫ్, ఆశిక్,అమ్ములు, పంచాయతీ కార్యదర్శి పాహిమా సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమనికి సిద్ధంకావాలి: ఎంపీపీ

విశాలాంధ్ర - పెళ్లకూరు : పలుకూరు మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీపీ పొలం రెడ్డి శేఖర్ రెడ్డి తెలియజేశారు. మండలంలో అన్ని గ్రామాలలో ప్రతి ఒక్క ఇంటి అన్ని పథకాలు అందుతున్నాయా లేదని అధికారులు గ్రామ సచివాలయ సిబ్బంది తెలుసుకొని ఎమ్మెల్యే వచ్చినప్పుడు హడావుడి కాకుండా జాగ్రత్తగా ఇంటి వారీగా వారికి అందుతున్న సంక్షేమ పథకాలు ఏవి రానివి ఏమున్నాయి రావాల్సినటి ఏమున్నాయి తెలుసుకొని ఎమ్మెల్యే వచ్చినప్పుడు సమాధానం చెప్పే విధంగా ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్, వ్యవసాయ అధికారి, పంచాయతీ సెక్రెటరీ, రెవిన్యూ డిపార్ట్మెంట్, గ్రామ సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నన్ను0 ప్రిస్కిలా, కే సురేష్ బాబు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలి

: సి సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణి కి సంబంధించి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తయ్యేలా చూడాలని, సి.సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ అన్నీ జిల్లాల కలెక్టర్లను ఆదేశించగా జిల్లా జాయింట్ కలెక్టర్ డి కె. బాలాజీ సంబందిత అధికారులతో మాట్లాడుతూ ..రిసర్వే ప్రకియ లో భాగం గాపత్రాలపంపిణి, ఫేజ్ 3 కు సంబంధించి 92 ఓ ఆర్ ఐ పనులను కూడా పూర్తి చేయాలనీ తెలిపారు. గురువారం విజయవాడ సి.సి.ఎల్.ఏ కార్యాలయం నుండి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యాచరణ, అమలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో స్పెషల్ సి ఎస్ సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుండి డి.ఆర్.ఓ. శ్రీనివాస రావు, సర్వే అధికారులు తదితరులు వీడియో కాన్ఫెరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ... మ్యుటేషన్ కరెక్షన్, ట్రాన్సాక్షన్, కోర్ట్ కేసులో పురోగతి, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ శాశ్వత జగనన్న భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీ కార్యక్రమంను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. మ్యూటేషన్స్ కోసం అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పూర్తి చేసేలా సంబంధిత అధికారులతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా డి ఆర్ ఓ సంబందిత అధికారులతో మాట్లాడుతూ... వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీ కార్యక్రమ కు సంబంధించిన పంపిణి,ఈ కే వై సి పూర్తిచేసెలా చూడాలని అన్నారు. మ్యూటేషన్స్ కోసం అందిన ధరఖాస్తులను పెండింగ్ లేకుండా పూర్తి చేసేలా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. చుక్కల భూమికి సంబందించిన పనులపై ఫోకస్ చేయాలనీ తెలిపారు.

ముఖ్యమంత్రి జగన్‌ను కలసిన లోకేష్ యాదవ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర యాదవ కార్పోరేషన్ మాజీ డైరెక్టరు లోకేష్ యాదవ్ గురువారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డితో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి తండ్రి చెవిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి ఇటీవల తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించదానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తుమ్మనగుంటకు వచ్చారు. ఇందులో భాగంగా ఆయన రేణిగుంట విమానాశ్రయానికి వచ్చారు. ఇక్కడ లోకేష్ యాదవ్ ముఖ్యమంత్రి జగన్ ను కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచడానికి 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు అందజేయడంఅందరూ హర్షిస్తున్నారని చెప్పారు. ఇందుకు ముఖ్యమంత్రి జగన్ ఆనందం వ్యక్తం చేశారు.

చల్లేశ్వర స్వామి ఆలయానికి మహర్దశ తీసుకొస్తాం

- దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు
చల్లేశ్వర ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దక్షిణ కైలాసంలో ఆదికాలంలో చెంచులు పూజించిన శ్రీ చెల్లేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం చైర్మన్ అంజూరు శ్రీనివాసులు తెలిపారు. శ్రీకాళహస్తిలోని పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీ చల్లేశ్వర ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పురాణ ప్రసిద్ధి చెందిన ఆలయాన్ని అభివృద్ధి చేసి కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ తెలిపారు. దక్షిణ కైలాసంలో ఆదికాలంలో చెంచులు పూజించిన శ్రీ చెల్లేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా దేవస్థానం చైర్మన్ అంజూరు శ్రీనివాసులు నడుము కట్టారు. శ్రీకాళహస్తి పట్టణం పానగల్ వద్ద ఓ మారుమూల సందులో ఉన్న ఆలయానికి మహర్దశ పట్టించే విధంగా 19 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఆలయానికి వెళ్లే మార్గాన్ని 15 అడుగులతో సిమెంటు రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. అలాగే ఆలయం ఉన్న ప్రాంతంలో ప్రాకారం చుట్టూ ప్రహరీ గోడను ఎత్తు చేయడం అలాగే ప్రకారం లోపల ఉన్న మహానంది వరకు ప్రదేశాన్ని ఎత్తుచేసి మహా మండపం నిర్మాణ పనులు చేపట్టారు. అలాగే పురాతన ఆలయం రాతి కట్టడం సున్నం కొట్టివేయడంతో కళాహీనంగా తయారైంది. దీన్ని సాండ్ బ్లాస్టింగ్ చేయాలని అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.. మారుమూల సందులో ఉన్న ఆలయాన్ని శ్రీకాళహస్తికి వచ్చే భక్తులందరూ సందర్శించే విధంగా అభివృద్ధి పనులు చేపట్టారు. గురువారం ఈ పనులను దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించి తగు సూచనలు చేశారు. స్థానికులు ఆలయ అభివృద్ధికి సహకరించి, మీరు అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి



విశాలాంధ్ర- పెళ్లకూరు: మండలంలోని కొత్తూరు గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఇంచార్జ్ మరియు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. నెలవుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైఎస్సిపి ప్రభుత్వం బీసీలకు 56 కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. బీసీలు వాసహించిన ప్రభుత్వం ఉన్నాది అంటే అది ఒక వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని తెలియజేశారు. బీసీల కార్పొరేషన్ నిధులు కేటాయించక 5 6 తేదీల్లో వచ్చిన బీసీ కార్పొరేషన్ లు మరొక పథకాలకు మళ్లించడం జరిగింది. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు కాపులకు వెయ్యి కోట్లు రూపాయలు కేటాయించడం జరిగింది బీసీల ఆదరణ పథకం కింద రెండు లక్షల రూపాయలు లోన్ ఇవ్వడం జరిగింది. బీసీలకు లక్ష రూపాయల సబ్సిడీ మరియు వడ్రంగులకు, సాకలి వాళ్లకు, కళ్ళు గీత కార్మికులకు అనేక సంక్షేమ పథకాల అందించిన ప్రభుత్వం ఉన్నదా అంటే అదే ఒక తెదేపా ప్రభుత్వమే అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంచికిష్టయ్య, ప్రధాన కార్యదర్శి దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి, కే మునేష్, శేఖర్ నాయుడు, ప్రసాద్ నాయుడు, మురళి నాయుడు, శివ,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

గడప గడప మన ప్రభుత్వం పనులకు భూమి పూజ

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండలంలోని కోగిలేరు గ్రామ పంచాయతీలో గడప గడప మన ప్రభుత్వం జీజీఎంపీ ద్వారా మంజూరైన పనులకు గురువారం భూమి పూజ చేసినట్లు సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 9,10 తేదీల్లో ఎమ్మెల్యే వెంకటేగౌడ కోగిలేరు గ్రామ పంచాయతీలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడప గడపకు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే వెంకటేగౌడ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం జీజీఎంపీ కింద కోగిలేరు గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనుల కొరకు 20 లక్షలు నిధులు మంజూరు చేసింది. ఈ పనులకు సంబంధించి భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆదేశాల మేరకు త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరందామ, ఉప సర్పంచ్ ఈశ్వర్, వార్డు సభ్యులు పుణ్యవతి, రత్నమ్మ, శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి గణపతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వనజ, నాయకులు శివశంకర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి, రమణ, రాజగోపాల్, సుబ్రహ్మణ్యం, అవినాష్, విజయ్, మునిరత్నం, నాదముని, విజయేంద్ర, నాగరాజు, వాలంటీర్లు లోకేష్, వాణి, సురేంద్ర, వినోద్, పవన్ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ: ఎంపీపీ

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి పి హెచ్ సి కేంద్రం ను గురు వారం ఉదయం స్థానిక ఎంపీపీ రెడ్డప్ప ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా హాజరు రిజిస్టర్ ను పరిశీలించి, సిబ్బందికి సమయపాలన సక్ర5 పాటించి,కాలయాపన చేయకుండా,వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు చికిత్సల పట్ల నిమిత్తం కాండి.రోగుల పట్ల సోదరి భావంతో మెలగాలన్నారు.అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో లోటుగా ఉన్న వస్తువులు ఏమన్నా కావాలని అడిగి తెలుసుకున్నారు. సమాధానంగా పి హెచ్ సి అధికారి డాక్టర్ విజయ చంద్రన్ సిబ్బందికి సరిపడు చేర్స్, టేబుల్స్, గదులు కొరతగా ఉన్నాయని చెప్పగా త్వరలో అన్ని సమకూరేలా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు.నూతన భవనం మూడు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రారంభించడానికి శ్రీకారం చూడతామని హామీ ఇవ్వడం జరిగుంది.అదేవిధంగా మండల కేంద్రంలోని ఆర్ ఎంపీ డాక్టర్లు తప్పని సరిగ్గా ప్రథమ చికిత్సలు మాత్రమే చెయ్యాలి, బెడ్స్ ఒకటి మాత్రమే వాడాలి, ఆర్ ఎంపీ డాక్టర్లు హద్దులు మించి చికిత్స లు చేయకూడదు.నిబంధనలు అతిక్రమించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజయ చంద్రన్ కు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా వారంలో రెండు రోజులు ఆర్ ఎంపీ వ్యవస్థపై కన్నేసి వారి వికృత చేష్టలకు అడ్డుకట్ట వేయాలన్నారు.ఆర్ ఎంపీ డాక్టర్లు మందులు అధిక ధరలు వెచ్చిస్తున్నట్టు మా వద్దకు ఫిర్యాదులు అందాయి దాన్ని ఒక్కసారి క్షేత్ర స్థాయిలో పర్యటించి చిట్ట బయటకు తీసి భరతం పట్టండని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి రెడ్డెప్ప, డాక్టర్ విజయ చంద్రన్,హెల్త్ ఎడ్యుకేటర్ పి.సావిత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

20 24 లో టిడిపి అధికారంలో రావడం తథ్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం : 20 24 లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని పార్టీ అధ్యక్షులు కార్యదర్శి చంగ్రాయ, యాదవ్, రాజేందర్ రెడ్డిలు అన్నారు. గురువారం కేఎం పురం పంచాయతీ గ్రామంలో గొల్ల కండిగ లో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ నిత్యవసర ఆరోపించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క పరిశ్రమలు కూడా వైసిపి ప్రభుత్వం తీసుకురాలేదని ఆరోపించారు. మూడున్నర సంవత్సరం గడుస్తున్న నిరుద్యోగ ఉపాధ్యాయులకి డీఎస్సీ ఏర్పాటు చేయలేదనివిమర్శించారు.ఏపీకి రాజధాని ఏదో తెలియని స్థితిలో విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు. ఎక్కడ సభలు నిర్వహించిన చంద్రబాబు నాయుడుకి అపూర్వ ఆదరణ లభిస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెరిగిపోతున్నాయన్నారు. పేదవాడికి ఇసుక దొరకడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులునాగేశ్వర రాజు, వాసుదేవ రెడ్డి, తిరుమల నాథ్, రవి యాదవ్, రవికుమార్, సోమశేఖర్ యాదవ్, ఈశ్వర్,, దస్తగిరి, ముజీబ్, సాటీర్, మార్ కొండయ్య, గంగాధరం, తదితరులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్లు సచివాలయాల్లో అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - వి. కోట: వెల్ఫేర్ అసిస్టెంట్లు సచివాలయాల్లో అందుబాటులో ఉండాలని మండల ఎంపిపి యువరాజ్ సూచించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఎంపీపీ యువరాజ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్లు సచివాలయాలలో అందుబాటులో ఉండాలని మధ్యాహ్న భోజన పథకాన్ని నిత్యం పర్యవేక్షిస్తూ సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం నివేదికలు పంపించాలన్నారు. స్పందన కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని తెలియజేశారు.కార్యక్రమంలో ఎంపీడీఓ బాలాజీ పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ గుండెకాయ జగనన్న

రాయలసీమ మహిళా శిశు సంక్షేమ శాఖ రీజినల్ చైర్మన్ శైలజా చరణ్ రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం గుండ్లపల్లి లో ఎంపీటీసీ లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ మహిళా శిశు సంక్షేమ శాఖ రీజినల్ చైర్మన్ మరియు చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకురాలు శైలజ చరణ్ రెడ్డి, మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి, జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు హాజరయ్యారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గుండ్లపల్లి మరియు వేదగిరి వారి పల్లి సచివాలయం అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని భారీ కేక్ను కట్ చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శైలజ చరణ్ రెడ్డి మాట్లాడుతూ మహా యజ్ఞానికి , కష్టానికి, పట్టుదలకు, మంచితనానికి కేరాఫ్ అడ్రస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రం యావత్తు కులాలకు మతాలకు ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా ఒకే ఒక పండుగ మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దే అని అన్నారు. మళ్లీ మన ముఖ్యమంత్రిగా అఖండ మెజారిటీతో జగన్మోహన్ రెడ్డి గెలవడం ఖాయం అని అన్నారు. రాష్ట్ర మహిళా తరఫున జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం, పార్టీల అతీతంగా జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. వైద్య ,విద్య, వ్యవసాయ రంగాలలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, ప్రభుత్వ పాఠశాలను నాడు నేడు కార్యక్రమం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమమే జగనన్న ధ్యేయమని అన్నారు.ఎంపీటీసీ లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతి జగన్మోహన్ రెడ్డి అని, వారి ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు ఎంపీటీసీ లోకేష్ రెడ్డి సచివాలయ పంచాయతీ కార్యదర్శులకు, వేదగిరి గారి పల్లి మరియు గుండ్లపల్లి వాలంటీర్లకు మెమెంటో మరియు శాలువా తో సత్కరించారు. వేదగిరి వారి పల్లి పంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డ్ దగ్గర ముఖ్య అతిథులు మరియు సచివాలయ సిబ్బంది మొక్కలు నాటారు. ఎంపైపల్లి సచివాలయం వద్ద వైస్ ఎంపీపీ రోజా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే వ్యవసాయ మండలి అధ్యక్షులు దేవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ గేటు లో, ఐరాల లో పీఎంఆర్ యూత్, కమతం పల్లెలో పూర్ణ మరియు వైస్ సర్పంచ్ సదాశివం ఆధ్వర్యంలో, 35 యర్లంపల్లి లోఎం పి టి సి లత రాజేష్ రెడ్డి, లోకనాథరెడ్డి ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిత్య సురేష్ రెడ్డి,వేదగిరి వారి పల్లి పంచాయతీ కార్యదర్శి బేబీ, సర్పంచ్ రాజేంద్ర,గుండ్లపల్లి పంచాయతీ సెక్రెటరీ, వైఎస్ఆర్ సీపీ నాయకులు చిన్నారెడ్డి, ధన చంద్రారెడ్డి,ఓబుల్ రెడ్డి, మునుస్వామి రెడ్డి, మధు రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి,రామచంద్ర, గూబల వారి పల్లి చంద్రశేఖర్, వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కార్యకర్తలు ప్రతిన పూనాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు పిలుపు

విశాలాంధ్ర చిత్తూరు: సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఈనెల 26వ తేదీన ఘనంగా నిర్వహించాలని చిత్తూరు జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం చిత్తూరులో సిపిఐ నగర సమితి సమావేశం జమిలాబీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 19 25 డిసెంబర్ 26న ఏర్పటై నాటి నుంచి భూమికోసం భుక్తి కోసం గూడు కోసం సమాజస్థాపన కోసం బడుగు బలహీన వర్గాల సమస్యల పైన కార్మిక కర్షక విద్యార్థి యువజన మహిళా సమస్యల పైన నిరంతరం రాజులేని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారతీయ కమ్యూనిస్టు పార్టీనే నని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని వివరించారు. చిత్తూరు జిల్లా ఏర్పాటై111 సంవత్సరాలు అయినా ఈ ప్రాంతం నుంచి ఎన్నికైన ముఖ్యమంత్రులు మంత్రులు రాయలసీమ అభివృద్ధికి ఏమాత్రం చొరవ చూపు లేదని ఆరోపించారు. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఎలాంటి పరిశ్రమలు యూనివర్సిటీలు కేంద్ర విశ్వవిద్యాలయాలు లేవని వాపోయారు. ఈనెల 26వ తారీఖున భారత కమ్యూనిస్టు పార్టీ 98 వ్యవస్థాప క దినోత్సవం సందర్భంగా చిత్తూరు జిల్లా అభివృద్ధి కోసం సిపిఐ కార్యకర్తలు ఎర్రజెండాలు ఆవిష్కరించి ప్రతిమ పూనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి గోపీనాథ్ పార్టీ శాఖ కార్యదర్శులు మనీ సత్యమూర్తి దాసరి చంద్ర జయలక్ష్మి బాలాజీ రావు విజయ్ గౌరీ కుమారి రమాదేవి గజేంద్ర బాబు దేవిడ్ కోమల కవిత తదితరులు పాల్గొన్నారు.

బైజుస్ విద్యా విధానంతో మరింత విద్యాభివృద్ధి: ఎమ్మెల్యే వెంకటే గౌడు

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రవేశపెట్టిన బైజుస్ విద్యా విధానం ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్య మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని పలమనేరు ఎమ్మెల్యే వెంటే గౌడ అన్నారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత టాబుల పంపిణీ కార్యక్రమం గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న సమాజానికి అనుగుణంగా టా బులు పంపిణీ ద్వారా విద్యాలు విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎనిమిదో తరగతి విద్యార్థులకు క్యాబ్లు పంపిణీ చేయడం ద్వారా కంప్యూటర్ సంబంధించి ప్రాథమిక స్థాయి విద్య మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ శ్రీ కేశవులు, విద్యా కమిటీ చైర్మన్ లియాకత్, వైసీపీ కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేతలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేతలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనను ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాటడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల ప్రతిభకు పునాధులు పడుతాయని అన్నారు. విద్యార్థులు. ఎప్పటికప్పుడూ వర్తమాన అవసరాలను గమినిస్తూ సైన్స్ ప్రయోగాలపై దృష్టిసారించాలని అన్నారు. అనంతరం మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ మాట్లాడుతూ విద్యార్థులకు బహుమతులు, మార్కులు ముఖ్యం కాదని సాంకేతిక సవాళ్లకు అడ్డం పట్టే ఆలోచనలే కావాలన్నారు. ప్రతి విద్యార్థిలోను ప్రతిభ ఉంటుందని దాన్ని చిరుప్రాయంలోనే గుర్తించడానికే విజ్ఞాన ప్రదర్శనలని అన్నారు. అలాగే మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగాలను సందర్శించారు. అనంతరం విజ్ఞాన ప్రదర్శనలో కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాల, పాదిరికుప్పం, ఆర్కేవీబీపేట, డీఎం పురం, విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు విజేతలుగా నిలిచారు. వారు జిల్లా స్థాయిలో జరిగే విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొంటారని ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వైవీ వసుమతీదేవీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర- పలమనేరు : ఎంపీ యు పి ఉర్దూ స్కూల్ ఇందిరమ్మ కాలనీగంటావురులోని ఎంపీయుపి ఉర్దూ స్కూల్ నందు మన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. మునఫ్ ఆధ్వర్యంలో "జాతీయ గణిత దినోత్సవం" నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా ఏ. మునఫ్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ సంఖ్యా శాస్త్రం అనంత శ్రేణులు అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశారని తెలిపారు. ప్రతి సంవత్సరం 22 డిసెంబర్ జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అందరు ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి రామానుజాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



విశాలాంధ్ర-గంగవరం: ప్రతి విద్యార్థి శ్రీనివాస్ రామానుజాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అకాడమిక్ సలహాదారు రాజేంద్ర రెడ్డి అన్నారు. గురువారం రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే శ్రీనివాస్ రామంజూమ్ ను ఆదర్శంగా తీసుకుని గణిత శాస్త్రములో విజ్ఞానం, ఆయన గణితంలో వ్రాసిన వ్యాసాలను చదివి అవగాహన చేసుకోవాలని కోరారు. రామానుజం చిన్నతనంలోనే గణితంలో ప్రావీణ్యం సాధించారు.కార్యక్రమంలో చైర్మన్ రవీంద్రబాబు, సునీల్ పాల్గొన్నారు.

నిత్య అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు గల నిత్య అన్నదాన పథకానికి బెంగళూరు వాస్తవ్యులు. రమణారెడ్డి లక్ష రూపాయలు డిడి రూపంలో ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి మరియు ఈవో వెంకటేశు దగ్గర అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దాతృత్వం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గిరిజన కాలనీలో నివాసం ఉండే బంగారయ్య, రమణమ్మ మనుమడు బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడు తుంటే ఈ సమస్యను వారు గురువారం వారు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన స్పందించారు. ఆ బాలుని వైద్య ఖర్చుల కోసం వారికి రూ.10వేలు ఆర్థికసాయం చేశారు. అవసరమైతే ఇంకా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. బాలుని ఆరోగ్యం త్వరగా కుదుట పడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, విజయకుమార్, మిన్నల రవి, రెడ్డివారి గురవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

11.5 లక్షల విలువచేసే బంగారు వెండి ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర - చిత్తూరు : ఒంటరిగా ఉన్న ఇండ్లను టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగను అరెస్ట్ చేసి 11.5 లక్షల విలువ చేసే బంగారు వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డి తెలిపారు. గురువారం చిత్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పెద్దపంజాణ మండలం పరిధిలో పొలం వద్ద ఉన్న ఇంటిలో భారీ చోరీ జరిగిందని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది అన్నారు. ఈ కేసు చేదించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల లో తిరిగి నేరస్తులకు సంబంధించి సమాచారం సేకరించడం జరిగిందని వివరించారు. ఈ క్రమంలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన మురుగన్ అనే అంతరాష్ట్ర దొంగ గురువారం ఉదయం పలమనేరు మదనపల్లి రోడ్డులోని కళ్ళు పల్లి వద్ద సంతరిస్తున్నట్లు పక్క సమాచారం రావడంతో దాడి చేసి అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఇతని వద్ద నుంచి 11.5 0 లక్షల విలువచేసే వెండి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన మురుగన్ గత రెండు సంవత్సరాలుగా దక్షిణ భారతదేశ పరిధిలోని ఆంధ్ర తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల పరిధిలో పొలాల వద్ద ఒంటరి గా ఉన్న ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడి భారీ మొత్తలను దోచుకునేవాడిని తెలిసిందన్నారు. ఇతనిపై మూడు రాష్ట్రాల్లో 40 కేసులు నమోదు అయి నట్లు ఎస్పి వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో పలమనే రు డిఎస్పీ సుధాకర్ రెడ్డి సిఐ అశోక్ కుమార్ ఐడి పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మద్యం రవాణా: ఐదు మంది అరెస్ట్

కారు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర-పలమనేరు: అక్రమంగా మద్యం తరలిస్తున్న కారుతో పాటు ద్విచక్ర వాహనాలు ఐదు మంది వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. డీఎస్పీ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో కలిసి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఐదు మందిని పట్టుకోవడం జరిగింది. డీఎస్పీ సుధాకర్ రెడ్డి కథనం మేరకు పలమనేరు రూరల్ పెంగారగుంట గ్రామానికి చెందిన జానకిరామ్ (54)గంగవరం మండలంలోని పసుపత్తూరు కు చెందిన శ్రీనివాసులు(40)తోటి శ్రీనివాసులు(36) కర్ణాటక రాష్ట్రం కు చెందిన సుబ్రహ్మణ్యం(27)ముని రాజులు(20)వీరందరూ కలసి కర్ణాటక మద్యం 26 బాక్సులు ఇందులో 2,496 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరికి పైలెట్లుగా వ్యవహరించిన కిరణ్ అలియాస్ రాజు ప్రకాష్ ఇద్దరూ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక మద్యం పట్టణంలో అధిక ధరలకు విక్రయించేవారు. వాటి విలువ సుమారు ఐదు లక్షలు రూపాయలు విలువ ఉంటుందని తెలిపారు. వారందరిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పలణి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగా కాలనీ నందు గల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గణిత విభాగం వారు జాతీయ గణిత దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాజశేఖర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో గణితం ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, హెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ మాథ్స్ శ్రీ వి. కె.దీనదయల్ ప్రసంగిస్తూ రామానుజన్ స్ఫూర్తి తో విద్యార్థినులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. గణిత అధ్యాపకురాలు పి. శోభాలత మాట్లాడుతూ ప్రతిభ ను వెతుక్కుని అవకాశాలు వస్తాయనేదానికి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం లో పరిశోధనల నిమిత్తం వెళ్లిన శ్రీనివాస రామానుజన్ జీవితం ఒక చక్కటి ఉదాహరణ గా నిలుస్తుందన్నారు. తదుపరి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎ. నరసింహా రావు వివిధ రంగాలలో గణితం ఉపయోగాలు, నేర్చుకోవలసిన ఆవశ్యకత ను గురించి వివరించారు. దీనిలో భాగంగా విద్యార్థినులకు నిత్య జీవితంలో గణితం ప్రాధాన్యత అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థినులకి బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే ఆఖరి సెమిస్టర్ లో గణితం లో మెరిట్ మార్కు సాధించిన విద్యార్థినులకు షీల్డ్స్ ఇచ్చి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో గణిత దినోత్సవం

విశాలాంధ్ర-పలమనేరు : పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ యొక్క పుట్టినరోజు ను పురస్కరించుకొని ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవాన్ని ఇంజనీరింగ్ విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... పిన్న వయసులోనే రామానుజం గణిత శాస్త్రంలో చూపిన పరిశోధనలు చెప్పిన గణిత సిద్ధాంతాలను గూర్చి చర్చించారు. శ్రీ రామానుజాన్ని ఆదర్శంగా తీసుకొని గణిత శాస్త్రాన్ని అభ్యసించాలని ఇంజనీరింగ్ విద్యార్థులకు కూడా ప్రోగ్రామింగ్ లో గణిత శాస్త్రము ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు,చైర్మన్ ఎంఆర్ సునీల్,అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామ్మూర్తి,హెచ్ ఓ డి విశ్వనాథ్, కోఆర్డినేటర్ డాక్టర్ మురళీకృష్ణ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబుల పంపిణీ

విశాలాంధ్ర- గంగవరం: మండల పరిధి లోని పాఠశాల విద్యార్థుల కు గురువారం ఎమ్మెల్యే వెంకటే గౌడ ట్యాబులు పంపిణీ చేశారు. కీలపట్ల పంచాయతీలో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొననున్నారు. కూరప్పల్లి, కీలపట్ల గ్రామాలు పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీ లకు అతీతంగా మంజూరు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, ప్రహ్లాద కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాణి మాట్లాడుతూ పంచాయతీలో పరిసరాల పరిశు భ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. పారిశుధ్యంలో సమస్యలు ఎదురైతే సచివాలయ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు ,గ్రీన్ అంబాసిడర్ పాల్గొన్నారు.

చిన్నారిపై అత్యాచారయత్నం

విశాలాంధ్ర-చిత్తూరు: అభం శుభం తెలియని ఐదేళ్ల చిన్నారిపై 35 ఏళ్ల యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బంగారుపాళ్యం మండలం టేకుమంద గ్రామంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న ఐదేళ్ల చిన్నారిపై అదే గ్రామానికి చెందిన 35 ఏళ్ల యువకుడు రెండు రోజుల క్రితం అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఆ చిన్నారి గట్టిగా అరవ డంతో ఆ యువకుడు పారిపోయాడు. బాలిక తల్లిదండ్రులు పోలీ సులను ఆశ్రయించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. దీనిపై బంగారుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ చిన్నారిని చికిత్స నిమిత్తం చిత్తూరు ఆస్పత్రి తరలించారు.

అనారోగ్యంతో టిడిపి నాయకుడు మృతి

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని కేశవ కుప్పం గ్రామంలో టిడిపి నాయకుడు ఎన్ కృష్ణమందడి అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. ఈయన మృతి పార్టీకి తీరని లోటు అని చిత్తూరు పార్లమెంట్ రైతు అధ్యక్షులు ఎన్ నాగేశ్వర రాజు పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చంగ్రాయ్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ మాజీ సర్పంచులు సోమశేఖర్ యాదవ్ లక్ష్మీ రవిరాజు తదితరుల పూలమాలవేసి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

ఉద్యాన పంటలే రైతుకు మంచి ఆదాయం

విశాలాంధ్ర - పాలసముద్రం : ఉద్యాన పంటలతోనే రైతుకు మంచి ఆదాయం వస్తుందని ఉద్యాన శాఖ అధికారి హరికృష్ణ రెడ్డి అన్నారు గురువారం నాడు మండలంలోని రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొబ్బరి కూరగాయలు పంటలు సాగు చేయడం వల్ల రైతు ఆర్థికంగా మెరుగుపడవచ్చని ఆయన అన్నారు తరువాత వీటిపై రైతులకు అవగాహన కల్పించారు అదే విధంగా వరి వేరుశనగ పంటలకు తెగుళ్లు రాకుండా ఎటువంటి మెలకువలు పాటించాలి అన్న దానిపై రైతులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు నాగ పద్మం రైతులు పాల్గొన్నారు.

పులిచెర్లలో రామానుజన్ జయంతి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాల లో గణిత శాస్త్రజ్ఞుడు రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సూర్యనారాయణ మాట్లాడుతూ గణిత శాస్త్ర అభివృద్ధికి రామానుజన్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. గణితంలో రామానుజన్ ను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని ప్రతిభ చూపాలన్నారు. గణితంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు డీఎం పురం విద్యార్థులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు డీఎం పురం విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం నమశ్శివాయ అన్నారు. గురువారం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ 21న శ్రీకాళహస్తీ పట్టణంలోని ఎస్వీ డిగ్రీకళాశాలలో నిర్వహించిన అండర్ -17,అండర్-14 జిల్లా స్థాయిలో నిర్వహించిన హ్యాండ్ బాల్ పోటీల్లో అండర్-17 పోటీల్లో భరత్ కుమార్,రితకలు ఎంపికైయ్యారని,అలాగే అండర్ -14 విభాగంలో బాలాజీ ప్రతిభ చాటుకోవడంతో వారు ఈ నెల 28 నుంచి 30 వరకు సత్యసాయి జిల్లాలోని కదిరి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని హెచ్ఎం పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు హ్యాండ్బాల్ క్రీడల్లో శిక్షణ ఇచ్చిన పీఈటీ తిరుమలరాజును, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రమౌళి మృతిపై తిరుమల దుకాణదారుల సంతాపం

విశాలాంధ్ర - తిరుమల : టిటిడి ఈఓ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి ఆకస్మిక మృతిపై తిరుమలలోని దుకాణదారులు గురువారం సంతాపం వ్యక్తం చేశారు. చంద్రమౌళి ఆత్మకు శాంతి చేకూరాలని మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తిరుమలలోని అన్ని ప్రాంతాలలో దుకాణాలు, హోటళ్ల ను స్వచ్ఛందంగా మూసివేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు సంతాప సూచికంగా మౌనం పాటించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రాష్ట్రంలో పెను సంచలనం..
అవినీతి కేసులో సూళ్లూరుపేట ఆర్డీవో అరెస్ట్

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : నెల్లూరు జిల్లాలోని సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లో జరిగిన భారీ అవినీతి కేసులో ప్రమేయం ఉన్నట్టు తేలడంతో సూళ్లూరుపేట ఆర్డీవోగా పని చేస్తున్న రోజ్మాండ్ ను ఏసిబి అధికారులు బుధవారం రాత్రి అరెస్టు చేశారు. కోట్ల రూపాయల సివిల్ సప్లైస్ కుంభకోణం కేసులో రోజ్మండ్ కోట్ల రూపాయలు వెనకేసుకున్నట్టు గుర్తించిన ఏసీబీ అధికారులు.రోజమండ్ కుటుంబానికి సంబంధించి ఆమె కుటుంబంలో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమానికి రెండు కోట్ల రూపాయల వరకు శివకుమార్ ఇచ్చినట్లు కూడా ఏసీబీ అధికారులు గుర్తించినట్టు సమాచారం ఉమ్మడి నెల్లూరు జిల్లా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లో గతంలో ఎండిగా పనిచేసి ,ప్రస్తుతం సూళ్లూరుపేట ఆర్డీవో గా పని చేస్తున్న రోజ్మండ్ కూడా అవినీతికి పాల్పడినట్లు పూర్తి ఆధారాలు దొరకడంతో ఆర్డీఓ గా పనిచేస్తున్న ఈమె అరెస్టుకు రాష్ట్ర సిఎస్ పర్మిషన్ కోరిన ఏసీబీ అధికారులు అనుమతులు రాగానే అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరు పరచడంతో రోజ్మండ్ కు జనవరి 4వ తారీఖు వరకు రిమాండ్ విధించినట్టు సమాచారం... ఇప్పటికే ఈ కేసుతో సంబంధం ఉన్న అనేక మందిని అదుపులోకి తీసుకుని విచా రించిన ఏసీబీ అధికారులు పలుచోట్ల వారికి సంబంధించిన ఆస్తులను గుర్తించి వాటిని సీజ్ చేస్తున్న క్రమంలో ఈరోజు రోజ్మాండ్ అరెస్టుతో కేసు కీలక దశకు చేరుకున్నట్టు ఈమెకు సంబంధించిన ఆస్తులు కూడా త్వరలోనే గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు చేపడుతున్నట్టు సమాచారం. నెల్లూరు జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో రోజ్మాండ్ పనిచేశారు,ఈమె పై అనేక ఆరోపణలు వున్నా తాను పనిచేసే దగ్గర సుప్రీం లాగా వ్యవహరిస్తూ వుంటారని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సభ్యునిగా రాధాకృష్ణ

విశాలాంధ్ర - తిరుపతి :ఏఐటీయూసీ అఖిల భారత మహాసభలు కేరళ రాష్ట్రంలో. అలిప్పి లో 5రోజుల పాటు జరిగింది.ఈ మహాసభలకు తిరుపతి జిల్లా నుండి -10 మంది ప్రతినిధులు హాజరైనారు. జిల్లాలో పెరుగుతున్న కార్మిక ఉద్యమాలు. సభ్యత్వాలు.. ఏఐటీయూసీ ని జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చినట్లు ఏఐటీయూసీ నగర ప్రదాన కార్యదర్శి ఎన్ డి రవి .జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాధాకృష్ణ జిల్లా కార్యదర్శి గా ఎన్నికయ్యాక గతం లో ఉన్న ఉద్య మాన్ని..కొన సాగిస్తూనే. జిల్లాలో ఉద్యమాలు పెరిగాయ ని. కార్మికులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించేది ఏఐటీయూసీ గా గుర్తింపు తెచ్చారని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా.. కార్మిక వ్యతిరేక విధానాలపై వీరోచిత పోరాటాలు నడపడంలో రాధాకృష్ణ గారు ముందుంటారని ఆయన అన్నారు. అలాగే రుయా లో సెక్యూరిటీ గార్డ్ ల యూనియన్ ను ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శిగా. ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా గతంలో కార్మిక ఉద్యమాలను పరుగులెత్తిం చారని. .కార్మి కులకు సమస్యవస్తే మొదట గా ఏఐటీయూసీ గుర్తు వచ్చేలా చేశారని .కార్య కర్తలు అందరిని ఐక్యం చేసి బలమైన ఏఐటీయూసీ నిర్మాణం..సమస్యలు పరి ష్కారం అయ్యేదాకా పోరాటాలు చేసేలా పట్టు పట్టడం..ఐక్యపోరాటాలు నడ పంలో రాధాకృష్ణ చురుకైన పాత్ర పోషించారు అని ఆయన అన్నారు. జాతీయ మహాసభల తీర్మానాలు.. కర్తవ్యాలు..ఈ జిల్లాలో అమలుకు ప్లాన్ చేస్తారని. అందులో భాగంగా తిరుపతి నగరంలో అమలు చేయడంలో మేము ముందు ఉంటామని ఆయన అన్నారు.

ఎంజీఎం ఆస్పత్రిలో ఉచిత కొవాగ్జిన్ బూస్టర్ డోస్

విశాలాంధ్ర-తొట్టంబేడు: కేంద్ర ప్రభుత్వం కొవిడ్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల ఎంజీఎం ఆస్పత్రిలో కొవాగ్జిన్ బూస్టర్ డోస్ ఉచితంగా వేయనున్నట్లు ఆ ఆస్పత్రి డైరెక్టరు గుడ్లూరు మయూర్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుమారు రూ.5లక్షల విలువ చేసే 2వేల కొవాగ్జిన్ బూస్టర్ డోస్ లను ప్రజలకు ఉచితంగా వేయడానికి సిద్ధంగా ఉన్నామని మయూర్ తెలిపారు. శ్రీకాళహస్తి, పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవ వాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 7288877300 ఫోన్ నెంబరులో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఈ బూస్టర్ డోస్ వేయించుకొని కొవిడ్ నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ నెల 31వ తేదీ వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని మయూర్ పేర్కొన్నారు.

వే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పైడి అంకయ్యకు ఘన సన్మానం

విశాలాంధ్ర - రేణిగుంట : వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్యకు గురువారం రేణిగుంట ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వి కార్తీక్, బి. మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ పేదలకు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎంతోమంది అనాధలకు, అభాగ్యులకు, వరద బాధితులకు, వికలాంగులకు, అనాధాశ్రమం లకు ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ సలహాదారు మురళి, సెల్వ, శీను, శివ, శివగామి, మణి, రాజేష్, రాము, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

-ప్రధానోపాధ్యాయురాలు షకినమ్మ

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: శ్రీనివాస రామానుజన్ దేశం గర్వించదగ్గ గణిత మేధావని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షకినమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ 135వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.వి. రాజు, చంద్రశేఖర్, పద్మ కళ, మార్కస్, తిమ్మరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాతులూరులో పేదలందరి ఇల్లుకు సమీక్ష

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి మండలం ఎంపీడీఓ విజిటెడ్ యథా లూరు సచివాలయం. పేదలందరికి ఇల్లుపై సమీక్షించడం జరిగినది. మరియు సిబ్బంది హాజరు పరిశీలించడమైనది. ముగ్గురు మూవ్మెంట్ రిజిస్టర్ వ్రాసిక్యాంపులో అత్య వస రమైనందున వెళ్ళిన్నారు. వాలంటీర్లును కూడా వారములో మూడు రోజులు తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయవలసినదిగా ఆదేశములు ఇవ్వడ మైనది. ప్రతి ఒక్క సిబ్బంది ఉదయం 10.30 లోపు హాజరు కావలసినదిగా ఆదేశించ డమై నది. హౌసింగ్ ఏఈ గారు కూడా హాజరు కావడం జరిగినది.

పాలు నేలపాలు: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలో 28 పంచా యితీ లలో ఉన్న అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే పాలు నేలపాలు అయ్యాయని ఏఐవై ఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తిరవి గురువారం శిశు సంక్షేమ కేంద్ర సిబ్బందినీ విమర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడు తూ పిల్లలకు ఇవ్వాల్సిన పాల ప్యాకెట్లు వృథాగా నేలపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల న్నారు. మండలంలో పదవ మైలు ఆర్చి మెయిన్ రోడ్ ప్రక్కన అటవీ ప్రాంతంలో అంగన్వాడి పిల్లలకిచ్చే పాల ప్యాకెట్లు వృథాగా నేల పాలు చేశారని విమ ర్శించారు.అంగన్ వాడీ విద్యార్థులకు ప్రభుత్వం పౌష్టి కాహారం అంది స్తున్న పాల ప్యాకెట్లు నేలపాలు చేసిన వారిని గుర్తించి కఠనచర్యలు తీసుకో వాలని ఉన్నతాధికారులు కోరారు .అయితే సీడీపీవో,అంగన్వాడి సూపర్ వైజర్ల నిర్లక్ష్యం పర్యవేక్షణలేకపోవడంతో పిల్లలకుచేరాల్సినపాలు నేల పాలైయ్యా యన్నారు. అంగన్ వాడీ టీచర్లు ఇష్టారాజ్యం గావ్య వహరిస్తున్నారన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు వంద ప్యాకెట్ల పైన నేలపాలు చేసిన ఏజెంట్లును వెంటనే వారి పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మానవాళి నిజ జీవితంలో గణితం పాత్ర కీలకం

- రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: మానవాళి నిజ జీవితంలో గణితంపాత్రఎంతో కీలకమైనదని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాల యం రెక్టార్ఆచార్య వి.శ్రీకాంత్రెడ్డి పేర్కొన్నారు. భారతీయ గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరిం చుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని గురువారం ఎస్వీయూ గణితశాస్త్ర విభాగం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రామానుజం చేసిన నూతన ఆవిష్కరణ ప్రపంచానికి దిశానిర్దేశం చేసిందని తెలిపారు. అతి పిన్న వయసులోనే ప్రపంచ గణిత మేధావిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. మన దైనందిన జీవితంలో గణితం అధిక ప్రాధాన్యత సంతరించుకున్నదని పేర్కొన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. శ్రీనివాసులు రెడ్డి రామానుజం జీవిత విశేషాలు కూలంకుషంగా వివరించారు. అనంతరం క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య కె. టి. రామకృష్ణారెడ్డి, గణిత శాస్త్ర విభాగాధిపతి ఆచార్య భారతి, పూర్వ ఆచార్యులు హనుమంతాచారి, నాగ ముని రెడ్డి, జగదీష్ వర్మ, కె.ఎం. భాను, రామకృష్ణ ప్రసాద్, సుందరమూర్తి, విశ్వనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనాథ్, ప్రస్తుత ఆధ్యాపకులు సుగుణమ్మ, జయసుబ్బారెడ్డి, సుధాకరయ్య, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నత ప్రమాణాలు గల విద్యే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందించడమే తమ లక్ష్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్ పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బియ్యపు మధు ముఖ్య అతిథిగా విచ్చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీని విద్యలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి జగన్ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నారని ఆయన చెప్పారు. అందులో భాగంగానే మొదట విడతగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు రూ.33వేల విలువ చేసే ట్యాబ్ ను ఉచితంగా అందచేస్తున్నట్లు చెప్పారు. ఇలా ట్యాబ్ ల ద్వారా విద్య బోధించే పద్ధతి దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదన్నారు. ఇలాంటి విధానం అమెరికాలో మాత్రమే ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్ అనేక నిర్ణయాలు తీసు కుంటున్నారని ఆయన చెప్పారు. ట్యాబ్ లు విద్యార్థులకు ఇవ్వడం వలన ప్రపంచమంతా వారి చేతిలో ఉంటుందన్నారు. విద్యార్థులు మంచి మేధావులుగా తయారుకావడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం తప్పనిసరి చేయడం విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ఆంగ్ల బాషలో విద్య నేర్చుకోవడం వలన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరుకుంటారని బియ్యపు మధుసూదనరెడ్డి అభిప్రాయపడ్డారు. పోటీ ప్రపంచంలో ఆంగ్లం నేర్చుకోవడం ఎంతో అవసరమన్నారు. గతంలో ఆంగ్లం బోధించడానికి కేరళ నుంచి ప్రత్యేక ఉపాధ్యాయులను పిలిపించుకునే వారని... ఇకపై ఆ అవసరం ఉండదన్నారు. ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో పంపిణీ చేస్తున్న ట్యాబ్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బియ్యపు మధు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శేఖర్, మండల విద్యాశాఖాధికారిణి భువనేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కత్తి రాజేశ్వరి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మేధా గురుదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో వెలసిన మేధా గురుదక్షిణామూర్తికి గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కరుణాకరన్ గురుకుల్ ఆధ్వర్యంలో గురుదక్షిణ మూర్తి స్వామి సన్నిధిలో కలశ ప్రతిష్ట చేశారు. వినాయకుని పూజ, కలశ పూజ, పలు వైదిక క్రతువులను వైభవంగా నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం గురుదక్షిణామూర్తిస్వామికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేళ జలాలతో స్వామివారికి వైభవంగా అభిషేకం నిర్వహించారు. తదుపరి దక్షిణామూర్తి స్వామికి పలు రకాల సుగంధ, పరిమళ పుష్పాలు, స్వర్ణ ఆభరణాలతో శోభాయమానంగా అల ంకరించి విశేష పూజలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. వేద మంత్రాలు మధ్య స్వామివారికి 108 దీపాలు పర్వత హారతి, చక్ర హారతి, కుంభహారతి, మహా మంగళ హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ , ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల గారి ఆర్థిక సహకారంతో వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్య చొరవతో గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని 16 వ వార్డు లో నివాసముంటున్న గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పైడి అంకయ్య మాట్లాడుతూ... నిరుపేదలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా వే ఫౌం డేషన్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, వినోద్, సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రొడ్డా గోపి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు గురువారం తొట్టంబేడు మండల పరిధిలోని సెయింట్ జేవియర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గణితానికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలు, వివిధ రకాల ప్రాజెక్టులతో గణిత నమూనాలు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ షెర్లీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు స్వెటర్లు పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగ రాష్ట్రీయ సేవా సమితి ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు స్వెటర్లు పంపిణీ చేశారు. స్థానిక ఆంజనేయపురం వద్ద ఉన్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల వసతి గృహంలో జరిగిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ప్రతి ఏడాది సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ ఏడాది మానసిక వికలాంగులకు శీతాకాలం సందర్భంగా స్వెటర్లు పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో కొరముట్ల రమణ వైఎస్ఆర్సిపి నాయ కురాలు లక్ష్మీనారాయణమ్మ, సుధాకర్ రాజు, జనార్దన్ రాజు, జనార్ధన్ రాజు, మల్లికార్జున ,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తప్పనిసరి: ఏడి

విశాలాంధ్ర - వెంకటగిరి: మండలం జంగాలపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలో వ్యవసాయ శాఖ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏడి నాగార్జునసాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చేయించుకోవాలని వివరించారు ఈ కార్యక్రమంలో ప్రస్తుత రైతు భరోసా కేంద్రం పరిధిలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుల పంట నమోదు పూర్తి చేసుకోవాల్సిందిగా రైతులను కోరారు ఈ పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలైన వైఎస్ఆర్ రైతు భరోసా పిఎం కిసాన్ పంటల బీమా , కనీస మద్దతు ధర వంటివి ప్రభుత్వ పథకాలకు వర్తించాలంటే తప్పనిసరి అని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఏవో సుజాత ఏ ఈ ఓ గోపి , వి ఏ ఏ దివ్య రైతులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో జగనన్న పచ్చ తోరణం

విశాలాంధ్ర -వెంకటగిరి: జగనన్న పచ్చ తోరణంలో భాగంగా వెంకటగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిలో వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నక్క భానుప్రియ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ తిరుపతి డివిజన్ వెంకటగిరి రేంజ్ అటవీ శాఖ అధికారులు సబ్ డి ఎఫ్ ఓ జ్ఞాన ప్రకాష్ రావు, ఫారెస్ట్ రేంజర్ బి రాజేంద్రప్రసాద్ సహాయంతో ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు కౌన్సిలర్లు ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి పట్టణంలోని 5వ వార్డ్, కాలేజీమిట్ట నందు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గారు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఇదేమి కర్మ కార్యక్రమంపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యల పై మాట్లాడినారు.ఈ కార్యక్రమంలోని టౌన్ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్, నియోజకవర్గ అనుబంధ కమిటీ, టౌన్ కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీ సభ్యులు, పార్లమెంట్ అనుబంధ కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, అన్ని గ్రామముల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి :ఏఓ రమేష్

విశాలాంధ్ర - గూడూరు : వ్యవసాయ, ఉద్యాన పంటలు వేసిన ప్రతి రైతు ఖచ్చితంగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రమేష్ అన్నారు. గురువారం గూడూరు మండలం దీనివలన రైతు కు పంటల బీమా , సున్నా వడ్డీ పంట రుణాలు, వైఎస్ఆర్ రైతు భరోసా మొ!!న ప్రయోజనాలు చేకురుతాయని కావున రైతులు రైతు భరోసా కేంద్రాలలో తప్పక పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి రమేష్ సూచించారు. గురువారం గూడూరు మండలం పోటుపాలెంలో పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పంట నమోదుకు ఆర్బీకే సిబ్బందికి సహకరించాలని కోరారు. మండలంలో యూరియా కొరత లేద న్నారు. పాలిచెర్ల , మిట్టాత్మకూరు, విందూరు, రామలింగాపురం, చెన్నూరు, తిప్పవరప్పాడు, కొమ్మనేటూరు మేకనూరు, పోటుపాలెం ఆర్బీకేలలో రైతులకు యూరియా సరఫరా చేస్తున్నట్లు తెలి పారు.యూరియా కావలసిన రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి తీసుకోవచ్చని తెలిపారు.ఇప్పటి వరకు ఈ సీజన్ లో మండలంలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా 272.7 మెట్రి క్టన్నుల యూరియాను సరఫరా చేసినట్లు తెలిపారు. అన్ని రైతు భరోసా కేంద్రాల నుంచి ఇండెంట్లనుపెట్టిఉన్నామన్నారు.యూరియావచ్చినవెంటనే రైతులకు సరఫరా చేస్తామని తెలిపారు.

గురుకులంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణంలోని మినీ గురుకులంలో గురువారం శ్రీకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పది మంది విద్యార్థులకు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రమా ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పున్నేపల్లి సుబ్రమణ్యం, శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్, గురుకులం హెచ్ఎం ప్రియాతి మేరీ, అట్రాసిటీ కమిటీ సభ్యులు కూరపాటి రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

టీటీడీ ఈవోగా అనిల్ సింఘాల్‌కు అదనపు బాధ్యతలు

విశాలాంధ్ర - తిరుమల : టీటీడీ ఈవో ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి మృతి చెందడంతో 12 రోజులు పాటు సెలవులో ఉన్న ధర్మారెడ్డి స్థానంలో టిటిడి ఇఓగా దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరి అనిల్ కుమార్ సింఘాల్ కి అదనపు భాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకురాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శిజవహర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.అలాగే 12 రోజులు పాటు తిరుపతి జేఇఓ వీరబ్రహ్మంను అదనపు ఇఓ గా భాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వులలో పేర్కొంది.జనవరి 3వ తేదిన తిరిగి ధర్మారెడ్డి ఇఓగా భాధ్యతలు స్వీకరించనున్నారు.

బైజూస్‌తో విద్యార్థుల భవిష్యత్ మెరుగుపడు తుంది : ఎంఎల్ఏ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : బైజూస్ ట్యాబ్‌ల తో భవిష్యత్తు కాలంలో విద్యార్థుల విద్య మెరుగుపడుతుందని సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జడ్పిటిసి ఆరణి ప్రతిమ అధ్యక్షతన బైజుస్ ట్యాబ్ విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం జరిగింది. పుత్తూరు డి వై ఇ ఓ రఘురామయ్య హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సుమారు 474 బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల పంపిణీలో భాగంగా మొదటి విడతలో ట్యాబ్‌లు అందిస్తున్నామన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థుల భావితరాలకు ఉపయోగ పడే విధంగా విద్యా ప్రమాణాలు పెంచుతున్నారని కొనియాడారు.బైజుయాప్‌ని థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసింది. గణితంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు . రానున్న రోజుల్లో పోటీ పరీక్షల కోసం ఆన్‌లైన్ వీడియో ఆధారిత అభ్యాస కార్యక్రమాలను అందించడంపై కంపెనీ దృష్టి సారించింది . 2012లో, సంస్థ డెలాయిట్ టెక్నాలజీ ఫాస్ట్ 50 ఇండియా ఆగస్ట్ 2015లో, సంస్థ బైజూస్: ది లెర్నింగ్ యాప్‌ను ప్రారంభించింది. పిల్లల కోసం బైజూస్ మ్యాథ్ యాప్‌ను మరియు బైజూ పేరెంట్ కనెక్ట్ యాప్‌ను ప్రారం భిం చారు.అదే సంవత్సరంలో, బైజూస్ భారతదేశపు మొట్టమొదటి ఎడ్‌టెక్ యునికార్న్‌గా మారింది. 2019 నాటికి, బై జూస్ విద్యార్థులలో 60% మంది మెట్రోయేతర మరియు గ్రామీణ నగరాలకు చెందిన వారు. విద్యనభ్యసిస్తున్నారు అన్నారు,జనవరి 2022లో, కంపెనీ ని మార్చి 2022లో, దోహాలో కొత్త ఎడ్‌టెక్ కంపెనీ మరియు ఆర్అన్‌డి కేంద్రాన్ని స్థాపించడానికి ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో ఒప్పందం కుదుర్చు కుంది.ఆగస్ట్ 2022లో బ్లూమ్‌బెర్గ్ న్యూస్ నివేదించింది, భవిష్యత్తులో విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించుటకు నేటి నుంచి ప్రయత్ని కొనసాగించు హర్షదాయకమైన్నారు. అనంతరం గాజుల పెళ్లూరు పంచాయతీలోని ఆదిలక్ష్మి గిరిజన కాలనీలో జగనన్న గృహాల గృహప్రవేశం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి. సర్పంచ్ బూదూరు వెంకటమ్మ, ప్రధానోపాధ్యాయురాలు ఎల్ విజయకుమారి, అజయ్ కుమార్ రెడ్డి, బి ఎన్ కండ్రిగ ఉప సర్పంచ్ కే ఎం రాజ, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి, దేవతా సంజీవయ్య, కేతారీహరి ప్రసాద్, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయుడు ఇన్ చార్జి ఎంపీడీవో త్రివిక్రమ్ రావు, సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం 'ఇదేం ఖర్మ' కార్యక్రమం శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 16, 17వ వార్డుల్లో నిర్వహించారు. ఈ వార్డుల్లో ప్రజలు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆయన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జ్ఞాపకాలను వారు నెమరు వేసుకున్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ మాట్లాడుతూ... ఒక అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ అధినేత జగన్ అరాచక పాలన సాగిస్తున్నారని విమర్శిం చారు. నిత్యావసర సరుకులు, విద్యుత్, బస్సు ఛార్జీలు, ఇంటి పన్నులు విపరీతంగా పెంచండంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ విధానాలతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించలేని దుస్థితిలో జగన్ సర్కారు ఉందని ఆయన చెప్పారు. ఇక వివిధ రకాల నిబం ధనల పేరుతో అర్హులైన పేదలకు కూడా ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తున్నారని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప... వైసీపీ హయాంలో ఏఅభివృద్ధిపని జరుగలేదన్నారు. బొజ్జల హయాంలో శ్రీకాళ హస్తిలో ఎపుడూ శాంతి భద్రతలు అదుపులో ఉండేవని... అయితే ప్రస్తుతం ఇక్కడ రౌడీయిజం పెరిగి పోయింద న్నా రు. ప్రజలు స్వేచ్ఛగా వీధుల్లో తిరగలేని పరిస్థితి ఇక్కడ ఉందన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే ప్రతిపక్ష పార్టీ నేతలపై అధికార పార్టీ వారు అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు పాల్పడు తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటివి పోవాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపిస్తే తన తండ్రి బొజ్జల గోపాలకృ ష్ణారెడ్డిలాగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జి.విజయ్ కుమార్, 16వార్డ్ నాయకులు బషీర్, జిలానీబాషా, మస్తాన్, కరీం, షఫీ, లాల్‌బాషా,మీర్జా,17వవార్డ్‌నాయకులుడీవీ నారాయణ, చాన్‌బాషాషాజహాన్, రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతినాయుడు, రెడ్డి వారి గురవా రెడ్డి,తిరుపతి పార్లమెంటు కోశాధికారిగా కంఠా రమేష్, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మిన్నల రవి, పోలూరు శ్రీనివాసుల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాగర మాల రోడ్డు నిర్మాణంలో అర్హులైన రైతులందరికీ న్యాయం చేస్తాం

- బిఆర్డీవో కిరణ్ కుమార్

విశాలాంధ్ర - నాయుడుపేట : సాగరమాల రోడ్డు నిర్మాణంలో భూసేకరణ విషయంలో అర్హులైన రైతులందరికీ న్యాయంచేస్తామని గురువారం ఆర్డిఓ కిరణ్ కుమార్ సంబంధిత రైతులతో అన్నారు. గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ గురువారం సూళ్లూరుపేట ఇంచార్జ్ ఆర్డిఓ గా బాధ్యతలు స్వీకరించారు స్వీక రించిన వెంటనే, నాయుడుపేట తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో సాగర మాల అవార్డు ఎంక్వ యిరీ కార్యక్రమం నిర్వహించారు. సాగంమాల రహదారి సూళ్లూరుపేట ఆర్డిఓ కార్యాలయపరిధిలో ఏడు గ్రామాలలో నిర్మించను న్నారు. నాయుడుపేట మండలపరిధిలో అన్న మేడు, చిలమత్తూరు, కాపులూరు గ్రామాలకు చెందిన రైతులతో కిరణ్ కుమార్ నేరుగా మాట్లాడి నారు.అన్నమేడు గ్రామపరిధిలో 28 మంది రైతులు చిలమత్తూరు గ్రామపరిధిలో 32 మంది రైతులతోనూ, కాపులూరు గ్రామ పరిధిలో 101 మంది రైతులతోనూ ఆయన సంభాషించారు. రిజిస్ట్రేషన్ చట్టం 1905 ప్రకారం జాతీయ రహదారులు చట్టం ప్రకారం భూ సేకరణ చేనున్నట్లు ఆయన తెలిపారు అన్నమేడు గ్రామ పరిధిలో 32 పాయింట్స్ 67 చిలమత్తూరు గ్రామ పరిధిలో 25.56 కాపులూరు గ్రామ పరిధిలో 43. 7 ఎకరాల భూమి రహదారి నిర్మాణానికి సేకరించాలని అధికారులు నిర్ణయిం చినట్లు ఆయన తెలిపారు ఈ రహదారి నిర్మాణానికి నోటిఫికేషన్ వెలువడక ముందు వెలువడిన తేదీకి మూడు సంవత్సరాల ముందు రిజిస్ట్రేషన్ వేల్యూ సబ్ రిజిస్టార్ ద్వారా అధికారులు సేకరించి ఉన్నారని దానికి 2.5 రెట్లు రైతుకు నష్టపరిహారముగా అందజేస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువకు 456 రోజులకు 12% వడ్డీతో రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. అన్నమేడు గ్రామంనందు మాగాని విలువ 4,70,067 రూపాయలు కాగా, ప్రస్తుతం 12,44,712 నష్టపరిహారంగా చెల్లిస్తామని తెలిపారు. మెట్ట రైతులకు11,02,167 రూపాయలు , రహదారి పక్కనవున్న భూమికు 11, 12,137 రూపాయలు నష్టపరిహారంగా అందజేస్తామని తెలిపారు. నేడు నిర్వహించనున్న కార్యక్రమంలో మర్లపల్లి, విన్నమాల,పుదురు గ్రామరైతులుతో ఆర్డిఓ సమావేశం అవుతారని అధికారులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట తాసిల్దార్ మాగర్ల రాజేంద్ర, ఆర్.ఐ. సాయి,వి.ఆర్.ఓ.లుమురళీకృష్ణ, నవీన్ కుమార్, మధుసూదన్ రావు,గ్రామరైతులు పాల్గొన్నారు.

రెండో పట్టణంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

విశాలాంధ్ర - గూడూరు : ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాజీ శాసన సభ్యులు పాశి సునీల్ కుమార్ సూచనలతో గురువారం గూడూరు పట్టణం నాయుడు కాలువ కట్ట (13వార్డు) క్లస్టర్ లో టీడీపీ నాయకులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివా సరావు, క్లస్టర్ ఇంచార్జ్ నిమ్మకాయల నరసింహులు, యూనిట్ ఇంచార్జ్ పిల్లెల శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ కడింపాటి వెంకటేశ్వర్లు, నాయకులు బాలసుబ్రమణ్యం, విజయ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి కోటేశ్వరరావు, యువత అరుణ్, వార్డు అధ్యక్షుడు, స్థానిక వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.